# 3

# "వారు అత్యానందభరితులై"

మనం ఎక్కడికి వెళ్లడానికైనా, ఏది చేయడానికైనా ముందు, "ఇందులో నాకేమి ఉంది?" అని తరచుగా అడుగనుద్దేశిస్తాం. ఈ విషయంలో ఆరాధన కూడ మినహాయింపు లేదు. నీవొక ప్రశ్న అడిగితే, వెంటనే నీవు జవాబు పొందవచ్చు. మొదట నీవు కొంత దూరం పోవాలి – ఒక ప్రయాణం చేయాలి, దేవునితో ప్రయాణం. నీవు ఆ ప్రయాణంలో ఉంటే, నీవు తెలిసికొంటావు.

మత్తయి 2లోని జ్ఞానులు యెరూషలేమువరకు నక్షత్రాన్ని వెంబడించారు. మెస్సీయ ఎక్కడ జన్మిస్తారో అని వారు విచారణ చేశారు. ఆయన బేత్లెహేములో జన్మిస్తారని ప్రవక్తయైన మీకా తెలిపాడు, బేత్లెహేమునకు వారు వెళ్లనారంభించగా, వారు మరల ఆ నక్షత్రాన్ని చూచారు, "అత్యానందభరితులయ్యారు" (10బి వ.). ఆరాధించడంలో ఆనందముంది. ఆరాధించడానికి అలవాటుపడినవారు ఆరాధించ ఎదురు చూడడంలో కూడ ఆనందిస్తారు.

మోరీయా కొండపై తన అనుభవంనుండి దిగి వచ్చినప్పుడు అబ్రాహాం ఎలా ఫీలయ్యాడో ప్రత్యేకించి బైబిలు చెప్పకపోయినా, ఆ చోటికి "యెహోవా యీరే" అని తాను పెట్టిన పేరులోనే ఆనందం యిమిడియుంది (ఆదికాండము 22:14ఎ). యెహోవా *ఎలా అనుగ్రహించాడు!* తానును, ఇస్సాకును పర్వతంనుండి దిగివచ్చుచుండగా అబ్రాహాం ఎలా ఫీలయ్యాడో ఎవరైనా ఊహించవలసిందే. దేవునికి బలిగా హృదయపూర్వకముగా తన కుమారుని అర్పించి వానిని అతడు తిరిగి పొందాడు. దేవదూత యిలా ప్రకటించిన మీదట ప్రత్యేకంగా అతడు ఆనందించియుండాలి,

> –నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుకతీయక యీ కార్యము చేసినందున నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను; నీ సంతతివారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదింపబడును ... (ఆదికాండము 22:16–18).

జ్ఞానులయొక్కయు, అబ్రాహాముయొక్కయు వర్ణనలు ఉదహరించేదేమంటే – "ఆరాధన కొరకైన దేవుని కోర్కెను ఎవడు నెరవేర్చుతాడో, వానికి స్వంత కోర్కెలు ఫలించి ఆనందం కలుగుతుంది."[1] ఈలాటి సంతోషము దేవుని వద్దనుండి పొందడం అనేది ఆరాధన యొక్క ప్రత్యేకమైన ఉద్దేశమైయుండకూడదు. అయినా ఆయన దైవికమైన ప్రసన్నతలోనికి ఆకర్షించబడడమనేది సహజమైన ప్రతిఫలమైయుంటుంది. "వ్యక్తిగతమైన

బహుమానం పొందే అవకాశంగా ఆరాధనను పరిగణించకూడదనే వాస్తవానికి, ఆరాధన వ్యక్తిగతమైన బహుమానాలు పొందదు అనేది అర్థం కాదు."[2]

## ఆత్మసంబంధమైన ఆనందం

ఆరాధననుండి పొందే ఆనందం సరదాగా కాలం గడిపినప్పుడుండేదో, లేక వినోదంలోనుండి కలిగే ఆనందం లాంటిదో కాదు. భౌతికమైన శరీర సంబంధమైన ఆనందమంతా నిలకడగా ఉండేది కాదు, గతించిపోయేది. Alfred P. Gibbs యిలా అనడంలో సరిగా చెప్పాడు,

> "ప్రభువు యొక్క ఈ ఆనందం మన బలమైయుంది," (దీనిని) దేవుని తన ఆలోచనల్లోనుండి నెట్టివేసి తన పాప భూయిష్టత, ఆ స్థితిలో చస్తే భయంకరమైన పర్యవసానాలు వస్తాయనే వాస్తవం పట్ల కండ్లు మూసికొనిపోయిన సందర్భంలో లక్ష్యంలేని, దేవుడులేని లోకస్థుడు కనుపరచే ఆనందమనే స్వభావంతో దీన్ని తారుమారు చేయకూడదు.[3]

ఇది యోహాను 16:22లో ప్రభువైన యేసు తన శిష్యులతో చెప్పిన అంతరంగపు, నిలిచియుండే లోతైన ఆనందమైయుంది. "... గాని మిమ్మును మరల చూచెదను, అప్పుడు మీ హృదయము సంతోషించును, మీ సంతోషమును ఎవడును మీ యొద్దనుండి తీసివేయడు." ఈ సంతోషము పైపైననే ఉండు వినోద సంఘటనవలన విలాసంవలన వచ్చేది కాదు, కాని దేవునితో ఒకనికి గల సన్నిహిత సంబంధంవలన అంతరంగపు జ్ఞానం (తెలివి) వలన మాత్రమే వచ్చేది. ఇది పొగగా "ఎగసిపోయే" కేవలం ఉత్సాహము వలన కలిగిన సంతోషం కాదు. శాంతము సంతుష్టి అనే వాటివలన పుట్టిన ఆనందమై యుంటుంది – ఆత్మ తుఫానులు అణచివేయబడి, దేవునియందలి విశ్వాసానికి లంగరుగా వేయబడిన విశ్రమ స్థానమైయుంది.

క్రైస్తవ ఆనందం ఆరాధన సందర్భంలోను యింకను యితర సందర్భాలలోను ప్రస్తావించబడింది. పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో ఆనందం అనే దానిని అనేకసార్లు ప్రస్తావించాడు. ఈ చిన్న పత్రికలో "ఆనందము" లేక "ఆనందించుడి" అనేదాన్ని పౌలు కనీసం ఏడుసార్లయినా వినియోగించాడు. 1:4లో "సంతోషముతో ప్రార్థన చేయుచున్నట్టు" మనం చదువుతాం. 1:25లో "విశ్వాసమునందు అభివృద్ధియు ఆనందమును పొందునట్లు" వారిని బలపరచే అవకాశం తనకు కలుగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తపరచాడు. ఏక మనస్సు ఏక ప్రేమ కలిగి, ఏక భావము గలవారుగా ఉండి నా "సంతోషమును సంపూర్ణము చేయుడి" అని వారిని కోరాడు (2:2), పైగా, "ప్రభువునందు ఆనందించుడి" అని అతడు వారిని కోరాడు (3:1; 4:4). ఫిలిప్పీలోని క్రైస్తవులను "నా ఆనందమును నా కిరీటమును" అని పౌలు చెప్పుకున్నాడు (4:1). తనకొరకు కనుపరచే అక్కరను బట్టి "ప్రభువునందు మిక్కిలి సంతోషించితిని" అని అన్నాడు (4:10). సంతోషము అనేది దేవునితో సన్నిహితంగా నడచుటకును తరచుగా ఆయనను ఆరాధించడంవలనను కలిగే సహజమైన ఫలితమైయుంటుంది. దేవుడు మనలను కేవలం

ఆరాధకులంగా ఉండాలని మాత్రమే కాదు ఆనందించు ఆరాధకులుగా ఉండ గోరుతున్నాడు.

దేవునికి సన్నిహితముగా, ప్రత్యక్షముగా కావించే ఆరాధనలో కలిగే ఆనందానికి కనీసం మూడు అంశాలు కావాలి. స్వాభావికంగా ఆరాధనలో ఫీలింగ్స్ ఉండాలి. నిజమైన ఆరాధన నెరవేర్పులో ప్రతిఫలిస్తుంది. అది *అద్భుతంగానూ, ఆశ్చర్యంగానూ* ప్రకటిత మౌతుంది.

## హృదయపూర్వకమైన ఆనందం

మంచి మనోభావన కలిగినంత మాత్రాన మనం నిజంగా ఆరాధించామనడం నిశ్చయం కాదని కొందరు ఆరాధకులు తమ ఆరాధనలో తమ భావాన్ని వ్యక్తపరచడానికి సందేహిస్తారు. మన ఆరాధన ఎటువంటిది అన్నదాన్ని మన భావన నియంత్రించ కూడదు (కొన్నిసార్లు మంచి భావన మతం కంటె ఎక్కువగా ఉంటుంది), ఆనందదాయకమైన ఫీలింగ్ నిజమైన ఆరాధనకు ఫలితమైయుంటుంది. మనోభావాల వెంట క్రియ వస్తుంది (యాక్షన్ వెంట ఫీలింగ్స్ వస్తాయి) ఫీలింగ్స్‌ను (మనో భావాలను) అధికారంతో చెప్పడం కష్టమని మనోతత్వ శాస్త్రవేత్తలంటారు, కాని చర్యలను అధికారంతో చెప్పడం కష్టం కాదు. మనం దేవునికి చెందినవారమని మరియు మనం ఆయన సన్నిధిలో ఉన్నామని ఎరిగి యుండడం సంతోషకరమైన మనోభావాలను పుట్టిస్తాయి. తన్ను గూర్చి బయలు పరచబడిన దేవుని చిత్తమును గూర్చిన జ్ఞానముపైనను, ఆరాధికులుగా ఆయన మనలను సృజించిన వాస్తవాన్ని ఎరిగినదానిపైనను పని చేయడానికి ఫలితంగా ఆనందం వస్తుంది. మనం ఫీలింగ్స్‌ను వెంటాడకూడదు, కాని ఆరాధనా ద్వారాల గుండా మన ఫీలింగ్స్ మనలను వెంటాడేలా మరల లోకంలోనికి తిరిగి వచ్చేలా అనుమతించాలి.

ఆయనను ఆరాధించడానికి దేవుడు మనలను రూపించుకున్నాడు, మరియు ఆరాధన హృదయపూర్వకమైనదై ఉండునట్లు ఆయన చిత్రించాడు. "ఆత్మతోను, సత్యముతోను" ఆరాధించడాన్ని గూర్చి మాట్లాడినప్పుడు (యోహాను 4:24), అది అసాధ్యం కాకపోయినా, ఫీలింగ్ లేకుండ ఉండడం కష్టమైయుంటుంది. "ఆత్మతోను" సత్యంతోను ఆరాధించవలసిన హేతువేమంటే – "దేవుడు ఆత్మ." ఆయన వాస్తవానికి మానవాతీతమైన ఆత్మ. మన ఆత్మలు సృష్టికి అతీతమైన దేవుని ఆత్మ సాన్నిధ్యానికి ఆరాధన ద్వారా వెళ్లి వస్తున్నామన్న జ్ఞానము ఆనందాన్ని కలిగించదా? నా మానవ ఆత్మారాధనలో దేవుని ఆత్మకు సంబంధం కలిగినప్పుడు, నాకు కొంత ఫీలింగ్ ఉంటుంది. "మన ఉనికి యొక్క సరిహద్దులకు దేవుని నెట్టివేసిన" మన "ప్రాపంచిక యుగంలో" "మానవాతీతమైన సంబంధాన్ని స్థాపించుకునే ఆరాధనా అనుభవం కష్టమైయుంటుందని" Robert Webber నమ్మాడు.[4]

A. W. Tozer యిలా అన్నాడు, "ఆరాధన ఎల్లప్పుడు అంతరంగ స్వభావంలోనుండి రావాలి. అది మానసిక ఆత్మసంబంధమైన ఉద్వేగము వంటి అనేక విషయాలతో కూడినదై ఉంటుంది."[5] "ఆరాధన మానవ వ్యక్తిత్వం యొక్క ఏక ముఖ సాధన కాదని గుర్తించే జ్ఞానము ప్రతి ఆరాధకుడు కలిగియున్నాడని … లేఖనముల ప్రకారము, 'ఆరాధన

ఆత్మతోను సత్యముతోను' కూడినదై – ఆత్మ, మనస్సు, ఉద్వేగములు, శరీరము అనే మానవ వ్యక్తిత్వమంతటిని పెనవేస్తుందని" Jack Hayford అంగీకరించాడు.[6]

తొలిగా, ఆరాధన అనేది పొందేదాన్ని గూర్చినది కాదు గాని యిచ్చునదైయుంది. ఏదియెలాగున్నా, చివరిలో, మనం యిచ్చేదానికంటె ఎక్కువగా పుచ్చుకుంటాం. మానసికంగాను, ఉద్వేగంగాను ఇస్సాకును దేవునికి సమర్పించి అబ్రాహాము పర్వతం దిగి వచ్చేటప్పుడు, తాను యిచ్చినదానిని తిరిగి పొందడం మాత్రమే గాక, దూతచే ప్రకటింపబడిన అధికమైన దేవుని దీవెనలను కూడ పొందాడు. ఏ దాపరికం గాని, ప్రశ్న గాని లేకుండగనే అబ్రాహాము దేవునికి లోబడ్డాడు. దేవుడు అబ్రాహాముకు ఏమి ప్రసాదించాడో అది రాబోయే అనేక సంవత్సరాలకు ఆనందానికి మూలంగా మిగిలిపోయింది. మనం దేవునికి ఎన్నడూ అధికంగా యివ్వలేం. ఆరాధనలో దేవుని స్తుతించేవారందరు తిరిగి దేవునిచే ఆశీర్వదింపబడతారు. ప్రభువైన యేసు వారి ఆరోహణాన్ని వర్ణించిన తరువాత, శిష్యులు "ఆయనకు నమస్కారము చేసి మహా ఆనందముతో యెరూషలేమునకు తిరిగి వెళ్లి యెడతెగక దేవాలయములో ఉండి దేవునికి స్తోత్రము చేయుచుండిరి" అని లూకా తెలిపాడు (లూకా 24:52, 53).

ఆనందాన్ని మహా ఘనంగా వ్యక్తపరచే ఒక విధానం పాటలు పాడడం. బైబిలంతటిలో, పాటలు పాడడం ఆరాధనను వ్యక్తపరచునదిగా ప్రస్తావించబడింది. "మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు" అని పౌలు పలికినప్పుడు (ఎఫెసీయులకు 5:19బి), పాటలు పాడే సందర్భంలోనే మాట్లాడాడు. హృదయంలో చేయబడిన గానం పవిత్ర హృదయముతో దేవుని స్తుతించుటలోని సంతోషాన్ని వ్యక్తపరచుటయై ఉంటుంది. "కృపా సహితముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానము చేయుచు" అని దీనికి సంబంధించిన వచనంలో పౌలు కోరాడు (కొలొస్సయులకు 3:16బి). మరల, కృతజ్ఞతాస్తుతులు చెల్లించే హృదయపూర్వక ఆనందం పాటలు పాడడంలో వ్యక్తపరచబడుతుంది. "ఏదియు సమానం కాని విధంగా సంగీతం సంతోషపు ఉన్నత స్థాయిలను పుట్టించగలదు."[7] "ఆత్మకు చిరునగవు కలిగించగల శక్తి పవిత్రమైన పాటలకుంది."[8] ఇశ్రాయేలీయులను దేవుడు ఐగుప్తు దాస్యంనుండి వెలుపలికి తెచ్చినది మొదలు పాటలు పాడడం ఆరాధనలో భాగమయ్యింది.

ఆరాధించే శరీర వైఖరిలో ఫీలింగ్స్ కూడ వ్యక్తపరచవచ్చు. మనం ముందుగానే గమనించినట్టు, మోకరించుట, సాగిలపడుట, చేతులెత్తుట అనేవి హృదయపు ఆరాధనను వ్యక్తపరచే సందర్భాల్లో లేఖనములయందు ప్రస్తావించబడ్డాయి. శరీర వైఖరికి సంబంధించి ప్రాముఖ్యమైన విషయమేమంటే, మనుష్యులు చూడాలనే ఉద్దేశంతో కాక, దేవునిపట్ల నిజంగా ఎలా ఫీలౌతున్నాడో దాన్ని వ్యక్తపరచేదైయుండాలి.

## హృదయం నిండిన సంతోషం

ప్రపంచంలో అనేక మతాల విధానాలు భయభ్రాంతులతో కూడినవైయున్నాయి. ఆరాధికులు వారి దేవతా ప్రతిమలను భయముతో సమీపిస్తారు, ఆ దేవతకు కోపం

వస్తే వినాశనం జరుగుతుందనే భయం వారిని పీడిస్తుంది. ఆ దేవతకు యిది సరియైన కానుకైయుంటుందని సమీపించినా, దాన్ని ఆరాధించడానికి ఈ కానుకలు సరిపోతాయో లేదో అనే సందేహంతో అతడు వెళ్లతాడు. ఇది కొంతమేరకు పాత నిబంధన యొక్క బలులకు సంబంధించిన లక్షణమైయుంటుంది. ఇప్పుడైతే – దేవుని గొర్రెపిల్లయైన క్రీస్తు ప్రభువు యొక్క బలిని బట్టి – హృదయానికి సిద్ధింపజేయు "గొప్ప సంతోషము" ఆరాధకులు దేవుని సింహాసనమును సమీపించడంలో కలుగుతుంది. హింసింపబడుతున్నవారికి కూడ ప్రభువు యిలా తెలిపారు, "సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును" (మత్తయి 5:12). హింసయందే సంతోషకరమైన నెరవేర్పును మనం కనుగొనగలిగినప్పుడు, "తన మహిమ యెదుట నిర్దోషముగా ఆనందముతో నిలిచినప్పుడు అది ఎంత ఎక్కువగా సిద్ధింపజేయబడుతుందో" (యూదా 24బి)!

మనకుండే మహా గొప్ప కోర్కెల్లో ఒకటి మనం ఏమి చేస్తున్నామో అందులో సిద్ధిని పొందడం లేక సంతుష్టి కలిగియుండుట. ఒక యువకుడు తాను కోరుకునే ఉద్యోగ విషయంలో నిర్ణయం తీసికొనడానికి పెనుగులాడతాడు, తన జీవితానికి సంతృప్తిని సిద్ధిని కలిగించుకోవాలని అనుకుంటాడు. తనకున్న సంసార బాధ్యతలకు అదనంగా ఉద్యోగం చేయాలని అనుకున్న యువతితో నేను మాట్లాడాను, ఆమె తనకు "సంతృప్తి కావాలని" చెప్పింది. సంతృప్తిని పొందడం (నెరవేర్చబడడం) సంతోషం అనేదానికి పర్యాయపదమై ఉంటుంది. ఆత్మ యొక్క అంతరంగపు కోర్కెలు శరీర సంబంధమైన వాంఛలతో కొన్నిసార్లు తారుమారు చేయబడతాయి. శరీరాన్ని సంతృప్తిపరచుకొన వెదకడం ఆత్మ యొక్క కోర్కెలను ఎన్నడూ నెరవేర్చదు. తనతో సంబంధం కలిగి పని చేయడానికిని కార్యం సిద్ధింపజేసికొనడానికిని దేవుడు మనలను సృజించాడు. మనము తనకు నివాస స్థలముగా ఉండునట్లు దేవుడు మనలను రూపించాడు (1 కొరింథీయులకు 6:19). దేవుడు తనకొరకు చేసికొన్న అంతరంగపు ఖాళీలో లోకంలో ఉన్న ప్రతిదానిని పిండుకొన్నామంటే, సిద్ధింప చేసికొనడమనేది మనలను తప్పించుకొనిపోతుంది. నిజమైన ఆరాధన ఆ ఖాళీని పూరించుతుంటుంది (నింపుతుంటుంది); అది దేవుని ప్రసన్నతను మన జీవితాల్లోనికి ఆహ్వానిస్తుంది. దేవునితో గల సహవాసమందు నెరవేర్పు కన్పిస్తుంది.

"ఆరాధన ఆరాధకునికి సంతోషాన్ని కలిగించడం మాత్రమే గాక, అది గాఢమైన తన ఆత్మ సంతుష్టిగా కూడ పరిణమిస్తుంది. ఇది అహం – సంతృప్తి అనేదానికి కేవలం వ్యతిరేకమైనది – అది ఒకడు అహంతో ప్రియముగా ఆక్రమించుకున్నదాని ఫలితమై యుంటుంది"[9] అని అనడంలో Gibbs కరక్ట్. ఆరాధన ద్వారా, విశ్వాసులు దేవుని అధికంగా ఎరుగుతారు, ఆయనను ఎక్కువగా అభినందిస్తారు. ఆయనను ఎరగడం ఆయనను ప్రేమించడమే. ఆయనను స్తుతించి ఘనపరచడం ఆయన ప్రసన్నతతో హృదయాన్ని నింపుకొనడమే. ఆయనతో నింపబడి, ఆయన మన విషయమై అక్కర కలిగియున్నాడని, మనం ఎరిగినవారమైయుంటాం. ఆయనతో ఆధిక్యత గల స్థితి మనకున్నట్టు ఎరిగియుంటాం – మనం ఆయనను పిలిచినప్పుడు, ఆయన మన మనవి

ఆలకిస్తాడు. ఆయన దృష్టిలో మనం జీవితాన్ని చూడ నారంభించినప్పుడు, ఆ దృక్పథంతో తీర్మానాలు చేసికొన్నప్పుడు, ఆ దృష్టిలో మన ఉనికి యొక్క ఉద్దేశాన్ని కనుగొన్నప్పుడు సిద్ధింపజేయబడడం కలుగుతుంది.

## భక్తి పూర్వకమైన భయమునురేపు ఆనందం

ఈ దినాల్లో, ఆరాధనా అనుభవం మీద చెప్పుకోదగినంత ఎంఫసిస్ పెట్టబడుతుంది (నొక్కి చెప్పబడుతుంది). విడ్డూరమేమంటే, సంఘ సేవలన్నియు ఆరాధనా అనుభవం కాదు. సంఘ కూడిక ఉత్తేజింపజేసే కదిలించే అనుభవమైయుండవచ్చు, అయినా అది ఆరాధన కాకయే పోవచ్చు. అయిపోయిన మీదట అనుభవమే మనతో నిలిచియుండునదై తిరిగి అది తరచుగా మనలను వెనుకకు తెస్తుంది. అందునుబట్టియే ఆరాధనలో నడిపించే నాయకులు అనుభవం మీద ఎక్కువ ఎంఫసిస్ పెడతారు. ఆరాధికులు తాము ఏమి అనుభవించారో దాన్నిగూర్చి మాట్లాడతారు; మళ్లీ మళ్లీ వారు తిరిగి రావడం మాత్రమే గాక, వారి అనుభవాన్ని యితరులతో పంచుకోవాలని కూడ కోరుకుంటారు. నిజంగా ఆరాధన అంటే ఏమో మనం గ్రహించకపోతే, మన అనుభవం నిజంగా ఆరాధనో కాదో మనం ఎరుగలేం. మనం దేన్ని అనుభవించాలని దేవుడు కోరుకుంటాడు? దేన్ని మనతో తీసికొని వెళ్లి దేన్ని గూర్చి మనం మాట్లాడాలి?

దేవుడు తన ప్రసన్నతను మనం అనుభవించాలని కోరుతున్నాడు. ఆరాధనలో, దేవునితో సహవాసం జరుగుతుంది. ప్రభురాత్రి భోజనం ఒక్కటిని గూర్చే మనం మాట్లాడడం లేదు, ఈ సంబంధం ఆయన ప్రసన్నతతోను, ఆయనతో మాట్లాడుకొనడం తోను జరుగుతుంది. ఆరాధనలో దేవుడు మనతో మాట్లాడతాడు, మనం దేవునితో మాట్లాడతాం.[10] *విశ్వం యొక్క భీకరుడగు దేవుని ప్రసన్నతలో* ఉన్నామని ఎరగడం కదిలించే అనుభవం. ఆరాధనా కూడికనుండి వెళ్లిపోయి, “నేడు నేను దేవుని సన్నిధిలో ఉన్నానని” చెప్పుకోడం దినాలు తరబడి మనలో ఆ అనుభూతి నిలిచియుంటుంది. “భయముతో కూడిన భక్తి – దేవుని యెడల ఆరోగ్యకరమైన భయముతో కూడిన భక్తి – ఆశ్చర్యం కలిగించే భావన అనేది నవీన ఆరాధనలో లోపించే స్వభావమైయుంది.”[11] “నిదురించే అనేకమంది పరిశుద్ధులు ఆశ్చర్యపడే భావాన్ని కోల్పోయారు” అని Warren Wiersbe అన్నాడు.[12] నేడు జనులు ప్రతిదానిని అర్థం చేసికొని వివరించడానికి వెదకుతున్నారు. వారు వివరించలేని దేనినైనా, వారు విడిచిపెట్ట దలచుకున్నారు. మర్మమైయున్నదానికి వారి మనస్సులో చోటు లేదు. ఈ తత్వమే ఆరాధనలోని మర్మాన్ని పోగొట్టింది.

దేవుడు మర్త్యులకు తన్ను వివరించుకునే లేక తన పక్షంగా వాదించుకునే పూచీ ఉన్నవాడు కాదు. ఆయన అలా ప్రయత్నించినా, అది మన గ్రహింపుకు అతీతమై ఉంటుంది. ఇస్సాకును బలి యియ్యమని ఎందుకు అడిగాడో వివరించుమని అబ్రాహాము దేవుని అడుగలేదు. తన చర్యలను వివరించుమని యోబు దేవుని అడిగినప్పుడు (యోబు 29–31), దేవుడు దీర్ఘ కాలం మౌనంగా ఉన్నాడు. చివరిగా, ఆయన జవాబిచ్చాడు – అది తన్ను వివరించుకొనడం కాదు, కాని యోబును ప్రశ్నించడానికే (యోబు 38–

41). ఆయన మార్గాలు గ్రహించడానికి వీలుపడనంత అద్భుతమైనవి. "ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు" అని పౌలు పొగిడాడు (రోమా 11:33).

యాజకత్వం యొక్క సర్వ హక్కులు, ఆధిక్యతలు దేవుడు నేడు క్రైస్తవులకు ప్రసాదించినా, ధైర్యంగా ఆయన్ను సమీపించడం అంటే సాధారణంగా ఆయన సముఖానికి వెళ్లడమని అర్థం కాదు. సంతోషంలో కొనియాడడం గుప్తమైయుంది; కాని తగని పరిచయాన్ని అది సమర్థించదు. ఆయన సమీపింపదగినవాడనియు, ఆయన ప్రసన్నతను వెదకుడనియు దేవుడు మనలను తెలిసికోవాలని కోరుతున్నాడు; కాని ఆ తెలివి "దేవుని సన్నిధానానికి వచ్చి పరుగెత్తడం, ఆయన ఒడిలో, ఎగిరి కూర్చుండడం, తన మెడ చుట్టు చేతులు వేసి, ఆయనను 'డాడి' (తండ్రీ లేక నాయనా) అని పిలవడం మితిమించిన చేష్టలౌతాయి."[13] కొనియాడడం పూజ సల్పడం ఒకదానికొకటి వ్యతిరేకమైనవి కావు. దేవుని శక్తిని బట్టి భయభక్తితో నిలిచిపోవడం, తన ప్రేమను శ్రద్ధను కొనియాడకూడదని అర్థం కాదు. *సంతోషించడం సాగిలపడి స్తుతించడం* అనేవి ఒకే సందర్భంలో ప్రస్తావించ బడిన పలు లేఖన భాగాలలో రెండవ దినవృత్తాంతములు 29:30 ఒకటైయుంది. "భయంకరుడవైన గొప్ప దేవా" అని నెహెమ్యా పలికి, అదే సమయంలో ఆయన కటాక్షమును గూర్చియు, ఆయన నిబంధనను గూర్చియు మాట్లాడాడు (నెహెమ్యా 1:5). "... నీ వాక్య భయము నా హృదయమందు నిలుచుచున్నది. ... నీవిచ్చిన మాటనుబట్టి నేను సంతోషించుచున్నాను" (కీర్తనలు 119:161, 162ఎ).

## ముగింపు

ఆరాధనా కార్యక్రమం ముగిసిన తరువాత ఒక రాత్రి నేను నా భార్య బార్బరా యిటీవల ఒక హోటలకు వెళ్లాం. (ఏదో) తింటానికి ఆర్డర్ యిచ్చి ఒక చోట తిష్ట వేశాం. ఇంకో జంట మా వెనుక కూర్చుండి, వారితో యింకా కలిసికొనవలసినవారి కొరకు వేచియున్నారు. వారేమంటున్నారో మేము ఆలకించ ప్రయత్నించలేదు, కాని వారి మాటలు చెవినిపడ్డాయి. వారు ఉల్లాసంగా ఉన్నారు! "ఈ రాత్రి చర్చ్‌లో మనకు మంచి సమయం కుదిరింది!" అనడం విన్నాను. అక్కడనుండి, వారు ఏమి చెప్పు కుంటున్నారో విన కుతూహలం కలిగింది.

నేను వినేకొంది, వారు వర్ణిస్తుంది ఆరాధనయేనా అని నాకు అనిపించింది. ఆరాధనలో "మంచి సమయానికి" నేను వ్యతిరేకిని కాదు. కాని ఊగులాడే కచ్చేరి (రాక్ కన్ స్టార్)లోనుండి వచ్చినవారితో వారి సంభాషణ ధ్వనించింది. ఫలాని వాయిద్య "సంఖ్యను" వారు మాట్లాడూతూ, దాన్ని వాయించినవాడు ఎంత బాగా వాయించాడో అని మాట్లాడుకొంటున్నారు. వాయించినవాని గూర్చి, వాయించినదాన్ని గూర్చి – అతనికి, ఆమెకు అందులో ఏది యిష్టంగా ఉందో దాన్నిగూర్చి మాట్లాడుకొంటున్నారు. ఎవరు ఆరాధనకు పాత్రుడో ఆయన గొప్పతనాన్ని గూర్చి ఒక రెఫరెన్సు వారు చేయగా విన్నాను.

దేవునిపట్ల భయంగాని, గౌరవంగాని ఉన్న సూచనకొరకు నేను వెదకి ప్రయోజనం లేకుండాపోయింది. వారి దృష్టియంతా భీకరుడైన దేవునిమీద కాక, మహా గొప్ప వాయిద్య కాలాపం మీదనే నిలుపబడినట్టు విన్పించింది.

లూకా 16:15లో ఈలాటి వేరొక దానిపై నిలిపిన భక్తిని గూర్చి యేసు మాట్లాడారు: "–మీరు మనుష్యులయెదుట నీతిమంతులని అనిపించుకొనువారు గాని దేవుడు మీ హృదయములను ఎరుగును. మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము." ఈ లేఖన భాగం మీద కామెంట్ చేస్తూ, గిబ్స్ యిలా అన్నాడు,

> ప్రతి క్రైస్తవుని హృదయాన్ని యిది ఎంతగా పరిశీలించాలా! బహు వినసొంపుగా, ఆరాధనకు సంబంధించి ఎంత రమ్యమైన పాటలైనా పాడవచ్చు, వినబడేలా వ్యక్తపరచవచ్చు, బహుగా ఎన్నిక చేయబడిన లేఖనపు భాషలోనే ఆరాధనా కూడికలో జరుగవచ్చు; అయినా దేవుని చెవిలోనికి దూరకుండాపోవచ్చు, లేదా దైవాంగీకారాన్ని అది పొందలేకపోవచ్చు కూడ.[14]

దేవునిపై దృష్టి నిలిపిన ఆరాధన హృదయాంతరంగములోనుండి రావాలి. తన పరిశుద్ధ నామము యొక్క స్తుతి, ఆరాధనలో సంతుష్టి మరియు సఫలతలను కనుగొనేది హృదయమే.

---

సూచనలు

[1]Alfred P. Gibbs, *Worship: The Christian's Highest Occupation,* 2d ed. (Kansas City, Kans.: Walterick Publishers, n.d.), 243. [2]Don Chambers, *Showtime! Worship in the Age of Show Business* (Nashville: 21st Century Christian, 1997), 179. [3]Gibbs, 43-44. [4]Robert E. Webber, *Worship Is a Verb: Eight Principles for Transforming Worship* (Peabody, Mass.: Hendrickson Publishers, 1999), 23-24. [5]A. W. Tozer, comp. and ed. Gerald B. Smith, *Whatever Happened to Worship?* (Camp Hill, Pa.: Christian Publications, 1985), 83. [6]Jack Hayford, *Worship His Majesty* (Dallas: Word Publishing, 1987), 131. [7]Ann Richmond Sewell, *The Sounds of Joy* (Searcy, Ark.: Hymnspirations, 1990), 15. [8]Aubrey Johnson, *Music Matters in the Lord's Church* (Nashville: 20th Century Christian, 1995), 11. [9]Gibbs, 243-44. [10]The supplementary article "ఆయన వాక్యము ద్వారా దేవునితో సంబంధం కలిగియుండుట" చూడు.

[11]Ken Neller, "Revelation and Christian Worship," *Harding University Lectures* (1992): 158. [12]Warren W. Wiersbe, *Be Amazed: Restoring an Attitude of Wonder and Worship* (Wheaton, Ill.: Victor Books/Scriptures Press Publications, 1996), 7. [13]Neller, 159. [14]Gibbs, 201.